# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.18.12.2018.**

**దోపిడీ పాల్పడిన కేసులో ఇద్దరు నిందితులకు ఒక నెల జైలు శిక్ష విధించిన న్యాయస్థానం**

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని అజిత్‌సింగ్ నగర్ పోలీస్‌స్టేషన్ **క్రైం.నెం.75/2015 సెక్షన్ 393 ఐ.పి.సి** కేసులో నిందితులైన విజయవాడ, న్యూ ఆర్.ఆర్ పేటకు చెందిన 1) గొంతుల దుర్గారావు(22), 2) కూరగంటి హోసన్న(24)లపై ది.18.12.2018న 1వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం అంగీకరించినందున నిందితులకు ఒక నెల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి విజయవాడ, న్యూ రాజరజేశ్వరీ పేటకు చెందిన మట్టపర్తి కృష్ణవేణి అను ఆమె ది.27.02.2015న రాత్రి 11 గంటల సమయంలో ఇంటి దగ్గర ఉండగా పై ఇద్దరు నిందితులు ఫిర్యాది ఇంటి దగ్గరకు వెళ్ళి డబ్బులు ఇవ్వమని లేక పోతే బ్లేడుతో దాడి చేస్తామని బెదిరించి ఆమోపై దాడి చేసి బెదిరించడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై మట్టపర్తి కృష్ణవేణి అజిత్‌సింగ్ నగర్ పోలీస్ స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెచ్.సి శ్రీ జె.కృష్ణ గారు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమితం సిసిఎస్ పోలీసువారిక పంపగా, దర్యాప్తులో భాగంగా సిసిఎస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ.ప్రసాద్ కుమార్ గారు నిందితులైన విజయవాడ, న్యూ ఆర్.ఆర్ పేటకు చెందిన 1) గొంతుల దుర్గారావు(22), 2) కూరగంటి హోసన్న(24)లను అరెస్ట్ చేయడం జరిగింది.

దర్యాప్తులో భాగంగా నిందితులైన విజయవాడ, న్యూ ఆర్.ఆర్ పేటకు చెందిన 1) గొంతుల దుర్గారావు(22), 2) కూరగంటి హోసన్న(24)లపై న్యాయ స్థానంలో నేరం అంగీకరించినందున 1వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు జడ్జి శ్రీ పి.బాల వెంకట కోటేశ్వర రావు గారు ది.18.12.2018న నిందితులకు ఒక నెల జైలు శిక్ష విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---